# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.19.12.2025.**

## రాష్ట్రవ్యాప్తంగా క్రైమ్ ఇన్వెస్టిగేషన్ లో ప్రథమ స్థానములో నిలిచిన ఎన్.టి.ఆర్.జిల్లా సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసులు

రాష్ట్ర డిజిపి శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐ.పి.ఎస్. గారి చేతులమీదుగా ABCD అవార్డ్ ను అందుకున్న నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు

ఈ రోజు ది.**19.12.2025**న డిజిపి ప్రధాన కార్యాలయంలో నేర పరిశోధన రంగంలో, కేసుల త్వరితగతిన పరిష్కారానికి అధునాతన విధానాలను పాటించి, వినూత్న మార్గాలను అనుసరించిన పోలీస్ అధికారులను గుర్తించి వారిని ABCD (AWARD FOR BEST IN CRIME DETECTION) అవార్డ్స్ ద్వారా డి.జి.పి. శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐ.పి.ఎస్.గారు అభినందించి సత్కరించారు.

ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 2025 ఒకటవ త్రైమాసానికి గాను ఉత్తమ ప్రతిభ కనబర్చిన కేసుల పూర్వాపరాలను, కేసుల పరిష్కారంలో వినియోగించిన సాంకేతిక పద్ధతులను, వినూత్న విధానాలను పూర్తిగా పరిశీలించి సిఐడి-డీజీపి శ్రీ రవిశంకర్ అయ్యన్నార్ ఐ.పి.ఎస్.గారు పటమట క్రైమ్ నెం. 70/2025 U/s 334 (4), 305 of BNS కేసును ప్రథమ బహుమతికి ఎంపిక చేయడం జరిగింది.

ఎన్.టి.ఆర్.జిల్లా పటమట పోలీసు స్టేషన్ పరిదిలో ఎనికెపాడు ఇంగ్రామ్ మైక్రో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వేర్ హౌస్ నందు జరిగిన దొంగతనంపై పటమట పోలీసు వారు క్రైమ్ నెం. 70/2025 U/s 334 (4), 305 of BNS అత్యంత క్లిష్టమైన మరియు కీలకమైన ఈ కేసును సాంకేతికతను ఆధారంగా చేసుకుని అతి తక్కువ సమయంలో చేదించి సుమారు 2.51 కోట్ల రూపాయల విలువైన 271 Apple iPhones మరియు వివిధ రకాలా Accessories (పూర్తి చోరీ సొత్తును) లను రికవరి చేసి నింధితులను అరెస్టు చేసినందుకు గాను ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు ABCD ( అవార్డ్ ఫర్ బెస్ట్ క్రైమ్ డిటెక్షన్) అవార్డులలో ప్రథమ బహుమతిని గెలుచుకోవడం జరిగింది.

సదరు అవార్డును రాష్ట్ర డి.జి.పి.శ్రీ హరీష్ కుమార్ ఐ.పి.ఎస్.గారి చేతులు మీదుగా పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు, క్రైమ్ డి.సి.పి. శ్రీ కె.తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్.గారు, ఏ.డి.సి.పి.శ్రీ ఎం.రాజారావు గారు, ఇన్స్పెక్టర్ శ్రీ ఎం.రాం కుమార్ గారు, క్రైమ్ సిబ్బంది అందుకోవడం జరిగింది.

* * *